జయజయ శంకర



హరహర శంకర

శాంకర సంవత్సరం 2533

సంపుటి : 4 సంచిక : 3 & 4

# శ్రీ కామకోటి వాణి

శ్రీ విశ్వావసు వైశాఖ - అధిక జ్యేష్ఠ మాసం, మే-జూన్ 2026



శ్రీ కంచికామకోటి పీఠం, కాంచీపురము



# క్షేత్రస్థాయి నుండీ ధర్మప్రచారం చేయాలి

గురుర్బ్రహ్మా గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః ।
గురుసాక్షాత్ పరంబ్రహ్మా తస్మైశ్రీ గురవేనమః ॥
శ్రుతి స్మృతి పురాణానాం ఆలయం కరుణాలయమ్ ।
నమామి భగవత్పాద శంకరం లోకశంకరం ॥
అపార కరుణా సింధుమ్ జ్ఞానదం శాంత రూపిణమ్ ।
శ్రీ చంద్రశేఖర గురుమ్ ప్రణమామి ముదావహమ్ ॥
చంద్రశేఖర చంద్రశేఖర చంద్రశేఖర పాహిమామ్ ।
చంద్రశేఖర చంద్రశేఖర చంద్రశేఖర రక్షమామ్ ॥
దేవే దేహేచ దేశేచ భక్తి ఆరోగ్య సుఖప్రదం ।
బుధ పామర సేవ్యంతం శ్రీ జయేంద్రమ్ నమామ్యహమ్ ॥
సదాశివ సమారంభామ్ శంకరాచార్య మధ్యమామ్ ।
అస్మదాచార్య పర్యంతాం వన్దే గురుపరంపరామ్ ॥
జగద్గురో శ్రీ భాష్యకార జయ పూజ్యపాద వర్యో ।
బ్రహ్మాత్మైక్యం బోధయస్వామిన్ అద్వైతాచార్య ॥
జయ జయ శంకరాచార్య కరితోమీ పరిచర్య ఆరతి యతివర్యా

ఇక్కడకు తెలుగు భక్తులు చాలామంది రోజూ వస్తున్నారు. ఈ రోజు కూడా ఇక్కడి సమావేశానికి అందరూ హాజరు అయ్యారు. వారిలో రమణ దంపతులు కూడా ఉన్నారు. వీరు ఆంధ్ర ఛత్తీస్‌ఘడ్‌లలో వున్న అనేక విద్యాసంస్థలను విశ్వవిద్యాలయాలను పర్యవేక్షణ చేస్తుంటారు. కంచి కామాక్షి అమ్మవారి గుడి ఉన్న కాంచీపురంలో సాంప్రదాయ పాఠశాలలను అమ్మాయిల కోసం స్థాపించి ధర్మం, మౌలికవిద్య రెండూ కలిపి నేర్పించాలన్న ఒక ఆలోచన మాకు కలిగినప్పుడు వారితో చర్చించాము. వారు వెంటనే శిరసావహించి అందుకు అవసరమైన సదుపాయాలను అక్కడ కల్పించారు. అలా అమ్మవారి సన్నిధిలో బాలికలకు ధర్మం, భక్తి, సంగీతంతో పాటు మంచి విద్యావిధానాన్ని ప్రోత్సహించగలిగాము. అలాంటి పాఠశాలలు ప్రస్తుతం అనేక చోట్ల ఏర్పాటైనాయి. మహారాష్ట్రలో కూడా స్థాపించబడి చక్కగా నడుస్తోంది.

మన దేశంలోనే ఆంధ్ర దేశం ఒక అద్వైత భూమి. భక్తి భూమి కూడా. ఆంధ్రదేశంలో భక్తి ప్రచారం ఈమధ్య బాగాపెరిగింది. కేరళలోని శబరిమలైకి వెళ్తున్న వారిలో కూడా ఎక్కువ భాగం ఆంధ్ర ప్రజలే అని అంటారు. కాశీ క్షేత్రంలో గర్భవాసం, ప్రయాగక్షేత్ర కల్పవాసం కూడా ఎక్కువగా తెలుగురాష్ట్రాల ప్రజలు చేస్తున్నారని విన్నాము. అలాగే ప్రయాగ కుంభమేళా కోసం పూజలు చేయాలంటే తెలుగువారే ముందున్నారు. ఇప్పుడు కొత్తగా అయోధ్యలో మంచి భవ్యమైన రాములవారి దేవాలయం వచ్చిన తరువాత అక్కడ కూడా యజ్ఞయాగాదులు, పూజలకోసం వచ్చి చేయించుకునేవారు కూడా ఆంధ్రులే. తమిళనాడులోనా లేదా ఆంధ్రాలో ఉన్నదా అని ఆశ్చర్యం

కలిగేటట్టుగా అరుణాచల క్షేత్రాన్ని అద్భుతంగా సేవించుకునేవారు, గిరి ప్రదక్షిణం చేసేవారు తెలుగువారే. కొందరు అక్కడ ఇళ్ళు కొనుక్కొని అక్కడే స్థిరవాసం ఏర్పర్చుకున్నారు. అన్నదానం చేస్తూ, సత్సంగం చేస్తూ సేవా కార్యక్రమాలలో పాల్గొంటూ శివభక్తులుగా జ్ఞానాన్ని కోరుకునేవాళ్ళు తెలుగువాళ్ళే. 'స్మరణాత్ అరుణాచలం' అని నమ్మేవాళ్ళలో తెలుగువారు ముఖ్యులు. ఉత్తర దక్షిణ దేశాలలో, అమెరికాలో అయినా గుడి గోపురం నిర్మాణం మాట వస్తే తెలుగువారే ముందుంటారు. పిట్స్ బర్గ్ మొదలుకొని ఎక్కువగా గుళ్ళు తెలుగువారే నిర్మించారు.

కానీ ఎవరు ఏ ప్రాంతానికి చెందినవారో ఆ ప్రాంత పరిస్థితులు, విశేషాలు తెలుసుకుని ఉండాలి. తెలుగు రాష్ట్రాలలో కూడా ధర్మానికి ఏ సమస్య లేకుండా, గుడి గోపురాలలో ధూప దీప నైవేద్యాలలో లోపం లేకుండా ధర్మప్రచారం ఎక్కువగా జరగడానికి ఆంధ్ర ప్రజానీకం తోడ్పడాలి. విదేశాలలో ఉన్నా, దేశంలోని ఏ ప్రదేశంలో ఉన్నా సొంత భూమిని ఆదర్శవంతం చేయాలి. సమయమూ సహాయసహకారాలు ఇచ్చి అన్ని ప్రాంతాలలో పూర్వవైభవం తీసుకురావాలి. ధర్మమూ, శాస్త్రమూ, అనుష్ఠానమూ, భక్తి ప్రచారమూ, భజనలూ – ఇవన్నీ చక్కగా జరగడానికి వీలుగా ఒక అవగాహన సదస్సు చేయాలి. మీ శక్తి సామర్థ్యాలతో తెలుగు రాష్ట్రాలలో ధార్మికసంస్థలు పెరగాలి. దానికోసం కొన్ని చర్యలు తీసుకోవాలి. సాంప్రదాయ పాఠశాల, వేద పాఠశాల, స్మార్త పాఠశాల, మహాప్రసాద పాఠశాల, సన్నాయి డోలు పాఠశాల, నాదస్వర పాఠశాల, ప్రమిదలు దీపాలు తయారీ కోసం – ప్రజాపతి కుంభకార పాఠశాల, గోసంరక్షణలాంటి సంస్థలు మేమూ మొదలుపెట్టి ప్రయత్నాలు చేస్తున్నాము.


హైదరాబాద్‌లో ఇళ్ళలో పుంగనూరు ఆవును పోషిస్తున్నారు. గృహస్తులు గోసంరక్షణం చేస్తున్నారు. కానీ గోసంరక్షణలో శిక్షణ పొంది నైపుణ్యం కలిగినవారు కావాలి. శాస్త్రీయతతో పాటు ఆధునిక పద్ధతులు జోడించి గోవులకు ఏ అనారోగ్యము రాకుండా చూసుకోవాలి. అందుకోసం 'భారతీయ గో విజ్ఞాన పాఠశాల' అని చిత్తూరు వద్ద ప్రారంభం చేసాము. అక్కడ కొందరు పిల్లలు తెలుగు మీడియంలో చదువుతున్నారు. ఆవులకు ఆరోగ్యకరమైన పచ్చిక, నీటివసతి అందుబాటులో ఉంచి పిల్లలకు అవగాహన ఏర్పడే ప్రయత్నం చేస్తున్నాము. దీనితో సామాజిక అభివృద్ధి కూడా



ఉంటుంది. దేశీ ఆవుపాల శ్రేష్ఠత గురించి కూడా అవగాహన కల్పిస్తున్నాము.

ఇక కన్స్ట్రక్షన్ గురించి మాట్లాడితే ముంబై, పూనావారికి నిర్మాణాల గురించి పూర్తిగా విజ్ఞానం ఉంది. పీఠం తరపున 'తక్ష' అనే కార్యక్రమం చేయబోతున్నాము. అందులో హస్తకళలు, వడ్రంగం, లోహ పరిశ్రమల గురించి, గ్రామీణ నేపథ్యం వున్నవారికి అవహాహన కల్పిస్తూ, ఉద్యోగ అవకాశాలు కూడా ఏర్పాటు చేయాలని యోచిస్తున్నాము.

కంచిలో శిల్పశాస్త్ర పాఠశాల ఉన్నది. గణపతి స్థపతిగారు శిల్పశాస్త్ర నిపుణులు. అనేక గుళ్ళు, గోపురాలు కట్టించారు. తెలుగువారికి శిల్పశాస్త్ర పరిచయం, ప్రచారం చేయడానికి మన మహాస్వామివారు వారిని ఆదేశించారు. భద్రాచలం, అన్నవరం, తిరుపతిలలో అనేక నిర్మాణాలకు వీరే కారకులు. శిల్పశాస్త్రము ఆంధ్రప్రదేశ్‌లో ప్రచారం కావడంలో వీరి పాత్ర ప్రధానమైనది.



గణపతి స్థపతిగారు మొదట్లో కంచిలో శిల్పకళ నేర్పించారు. శిల్పశాస్త్ర ప్రచారానికి తోడ్పడ్డారు. గురుకులం ప్రారంభించి కొందరు విద్యార్థులకు శిల్పశాస్త్రం నేర్పించారు. ఇప్పుడు కంచిలో వుండి శ్రీ చంద్రశేఖరేంద్రసరస్వతీ మహా విశ్వవిద్యాలయం తరపున 5 సంవత్సరాల శిల్పశాస్త్ర డిగ్రీ చదవడానికి సిలబస్ తయారుచేశారు. థియరీ, ప్రాక్టికల్స్ నేర్పించి క్వాలిఫికేషన్ సర్టిఫికెట్ జారీ చేయడం జరుగుతోంది.

కొత్తగుడి కట్టడం కంటే, ఉన్న గుళ్ళల్లో ఏమేమి అవసరాలు వుంటాయో వాటిని జీర్ణోద్ధరణ చేయాలి. చాలా ఆలయాలలో అర్చకులు, వేదపండితులు, ప్రసాదం చేసేవారు కొరతగా ఉన్నారు. కలశాలు, రథాలు చేసేవారు, శిల్పశాస్త్రము తెలిసిన వారు చాలా తక్కువ. కంచిలోనే ఏకామ్రేశ్వరస్వామి గుడి రథము 60, 70 సంవత్సరములు ఆగిపోయింది. కొత్తగా చెక్కతో రథం చేయించాము. ఇవన్నీ తయారుచేయడం గుడికి సంబంధించిన 'రెలిజియస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్' ప్రోగ్రాం కింద వస్తుంది. తెలుగు రాష్ట్రాలలో సంస్కృత భాషని కాపాడాలి. సామెతలను, శతకాలను (కాళహస్తీశ్వర శతకం, వేమన శతకం, సుమతీ శతకం, కుమారి శతకం, కుమార శతకం, భాస్కర శతకం) నీతి శాస్త్రాన్ని మనం మరువకుండా పిల్లలకు నేర్పించాలి.

తెలుగువాళ్ళు భక్తిప్రపత్తులతో అన్నీ చేస్తారు. తమిళనాడులో లాగా నాట్యం సంగీతం వంటివాటిని కూడా ఆంధ్రప్రదేశ్ సంస్కృతిలో కలిపితే ఇంకా బాగా అభివృద్ధి వస్తుందని అనుకుంటున్నాము. వివిధ కళాకారుల సహకారంతో 'సనాతన ధర్మ సేవా గ్రామం' స్థాపించాము. ఒంగోలు పక్కన పొదిలి గ్రామంలో 31 ఎకరాలలో సిబిఎస్‌సి పాఠశాల, గోశాల, సంస్కృత పాఠశాలలను ఏర్పాటు చేసాము. ఉత్తరోత్తరంగా అది అభివృద్ధి కావాల్సి ఉంది. ఒక ప్రైమరీ హెల్త్ సెంటర్ కూడా అక్కడ ప్రారంభించాలని ఉద్దేశ్యము. గ్రామీణాభివృద్ధి, ధార్మికమైన ధర్మప్రచారంలో మనం ఇంకా ఎదగాలి. ఆంధ్రప్రదేశ్‌లో కొన్ని ధర్మ కార్యక్రమాలు చేస్తూ, సంస్కృతం శాస్త్రం చదువుకున్న వారిని ప్రోత్సహించాలని తెనాలిలో 'శాస్త్ర పోషక సభ' అని ఏర్పాటు చేసాము. ఇప్పుడు 70 మంది శాస్త్రపండితులు ఈ సభ ద్వారా తర్కరత్న, వ్యాకరణరత్న, మీమాంసరత్న, వేదాంతరత్న, అనేవారు తయారైనారు. తెలంగాణా, ఆంధ్ర, రాయలసీమ, ఏజెన్సీ ప్రాంతాలలో ప్రజలయొక్క ధార్మిక అవసరాలు ఏమున్నాయో పరిశీలించాలి. రేషన్, అడ్మినిస్ట్రేషన్ విషయాలకు ప్రభుత్వాలు, ఇంకా మీ లాంటి గృహస్థులు సహకారం చేస్తారు. కానీ ప్రజల యొక్క ధార్మిక అవసరాలు తీర్చే పురోహితులు, పండితులు, జ్యోతిష్కులు అందుబాటులో ఉండాలి.

తండ్రి కొడుకు ఒకే నక్షత్రంలో పుడితే శాంతి చేయాలి. ధర్మప్రచారంలో మనం గ్రామస్థాయి నుండీ చేయాల్సిన చాలా విషయాలు వున్నాయి. దీనికోసం ప్రతి గ్రామంలో బాగా చదువుకున్న వాళ్ళను తయారు చేయాలి. పెళ్ళి చేసుకువాలనే వారికి సత్సంబంధాలు రావాలి. ధర్మాన్ని ప్రచారం చేయటానికి చైతన్యం ఉండాలి. దానికి సహకారం కావాలి. గర్భవతులకు 'ప్రహ్లాద' అనే ప్రణాళిక పెట్టి వారిని ఆహ్లాదంగా ఉంచడానికి ప్రయత్నం చేస్తున్నాము. అలా క్షేత్రస్థాయి నుండీ ధర్మ ప్రచారాన్ని దృఢనిశ్చయంతో చేస్తే, భవిష్యత్తులో మన ధర్మానికి ఉపయోగంగా వుంటుంది. గ్రామ పరిరక్షణ జరుగుతుంది.

అలా మనం భక్తులందరిని కలుపుకొని తెలుగు రాష్ట్రాలలో



ప్రతి గ్రామంలో కూడా ధర్మప్రచారం చక్కగా జరిగేటట్టు చూడాలి. ఒక స్పిరిట్యువల్ మ్యాన్‌పవర్‌ను తయారు చేయాలి. ఈ మధ్య తిరుపతిలో 53 పాఠశాలల్లో సంగీత, మృదంగ, నాట్య పోటీలు పెట్టి, గ్రామీణ పరిసరాలలో వుండే ప్రజలకు, తెలుగు మీడియం చదువుతున్నవారికి సంగీతం, నృత్యం అంటే తెలియపరిచి 'నందివిద్యా నటేశ్వరి' అనే కార్యక్రమం చేయించాము. పేదలకు, గ్రామీణ ప్రజలకు కూడా ఈ కళలు, సంగీతంలో ప్రవేశం, ఆదరణ, ఆసక్తి కలిగించాలి అనే సదుద్దేశ్యంతో ఈ ప్రయత్నం చేసాము.

ఈ సంవత్సరం 100 పాఠశాలలు చిత్తూరు, తిరుపతి జిల్లాలలో ప్రారంభిస్తున్నాము తిరుపతి చుట్టుప్రక్కల హిందూ ధర్మప్రచారం చేయడానికి ముందు చర్యలు తీసుకోవాలి. ధర్మానికి ముఖ్య కేంద్రం తిరుపతి. అక్కడ ధర్మ పరిరక్షణ, పర్యావరణ పరిరక్షణ చేయాలి. మన హిందూ ధర్మప్రచారం కోసమే ఈ కార్యక్రమాలు జరుగుతాయి. ఈ విషయాలన్నింటిని ముంబై, పూనాలో వుండే తెలుగు భక్తులకు, దాతలకి, తెలియజేయాలి. కనీసం ఒక పదివేలమందైనా ముందుకు వచ్చేలా చేయాలి. ప్రథమ్ చరణ్ అని అంటారు. అలా మీరు ముందడుగు వేయాలి.

'జననీ జన్మ భూమిశ్చ స్వర్గాదపి గరీయసి' అని చెప్పినట్టుగా సత్సంబంధాలతో సామరస్యంగా ఉండాలి. కృష్ణా, గోదావరి, రాజమండ్రి, విశాఖపట్నం జిల్లాలలో చిన్న వసతిగృహాలు నిర్మించి, పుణ్యక్షేత్రాలు దర్శించేవారికి వసతి కల్పించాలి. ఆదిలాబాదు నుండీ అరసవెల్లి వరకు, కాళేశ్వరం నుంచి ఇచ్ఛాపురం సమగ్ర అభివృద్ధి ఉండాలని మా ఆకాంక్ష. ధర్మోరక్షతి రక్షితః అని ధర్మానికి మనం సేవ చేస్తూ భగవంతుని ఆశీర్వచనము, కంచి కామాక్షి అమ్మవారి ఆశీస్సులు మీకు వుండాలని కోరుకుంటున్నాము.

*హర హర శంకర జయ జయ శంకర*

# 'సత్యం వద ధర్మం చర - అనేది భారతీయతత్త్వం'

## ముంబై స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో శ్రీ విజయేంద్ర సరస్వతి స్వామివారు చేసిన అనుగ్రహభాషణం




*గురుర్బ్రహ్మా గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః ।*
*గురుసాక్షాత్ పరంబ్రహ్మ తస్మైశ్రీ గురవేనమః ॥*
*వక్రతుండ మహాకాయ కోటి సూర్య సమప్రభా ।*
*నిర్విఘ్నం కురు మే దేవా సర్వ కార్యేషు సర్వదా ॥*

నేడు మనోహరమైన, భవ్యమైన సభాప్రాంగణంలో బి.ఎస్.ఇ (ముంబై స్టాక్ ఎక్స్ఛేంజ్) ద్వారా మన భావాలను పంచుకోవడం (ఎక్స్ఛేంజ్) జరుగుతోంది. మార్కెట్ ప్రకటించిన ధరతో డబ్బు, బంగారం, వెండి మార్పిడిని వీరు చేస్తున్నారు. దానితోపాటు దీని వెనుక ఉన్న ఉద్దేశ్యం గురించి ఈరోజు ప్రముఖ వ్యక్తులు సుందరరామ్‌గారు సంస్కృతంలో సరళమైన భాషలో మాట్లాడారు. సంస్కృతికి కూడా అద్భుతంగా నివాళి ఇచ్చారు. తరువాత నలుగురు తమ ప్రసంగాలలో చెప్పాల్సిన విషయలన్నీ ఇప్పటికే చెప్పేసినా, మమ్మల్ని మాట్లాడమని కోరారు కాబట్టి కొన్ని విషయాలు చెప్తాము. మొదటగా దామోదర్‌గారికి గత 25సంవత్సరాలుగా కంచిపీఠంతో అనుబంధం ఉంది. ఎక్కడైతే మంచిపనులు జరుగుతాయో వాటిని కంచిపీఠం అభినందిస్తూ వాటిలో పాలుపంచుకుంటుంది. కానీ ఎక్కడైతే కొరత, దుస్థితి, సహాయం చేయాల్సిన అవసరం ఉందో అక్కడికే ముందుగా వెళుతుంది. గోదావరి తుఫాను గాలులైనా, లాతూరు, ఉమర్గా, గుజరాత్ భూకంపాలైనా, సహాయం అందించడమే కాకుండా, స్వయంగా శ్రీ జయేంద్రసరస్వతీస్వామి వారు ఆ స్థలానికి చేరుకున్నారు. సహాయం అందించడం ఒక ఎత్తయితే, అక్కడ సాహసంతో నిలబడటం ఇంకా గొప్పవిషయం. ఇది శంకర్‌గారికి స్వయంగా అక్కడ స్వామివారితోనే ఉండటం వల్ల తెలిసింది. ఆచార్యులవారు ఎక్కడ ఏది, ఎంతవరకు సాధ్యమో అక్కడ పనిచేయడంలో ఆయన ఎప్పుడూ వెనకడుగు వేయలేదు. వారి పని ఎప్పుడు శ్రద్ధా నిష్ఠలతో కుడి ఉంటుంది.

పరమగురువులు శ్రీ చంద్రశేఖరేంద్రసరస్వతీస్వామివారి శతాబ్ది మహోత్సవం 93-94లో జరిగినప్పుడు, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి కోసం ఏదైనా చేయాలని నిర్ణయించారు. అప్పుడు మన ఉద్దేశ్యాలైన విద్య, వైద్యం, వేదం ప్రకారం అక్కడ ఒక నేత్రాలయాన్ని ప్రారంభించాలని నిశ్చయించారు. అప్పట్లో అక్కడి ప్రజలు చికిత్స కొరకు చెన్నై, వేలూరు వరకు రావాల్సివచ్చేది. సమయం, ఖర్చు కూడా ఎక్కువే. పైగా భాషా సమస్య కూడా ఉండేది. చిన్న చిన్న అనారోగ్యాల కోసం అంత దూరం రావడం కొన్నిసార్లు కష్టమయ్యేది. లేదా రావడానికి ఆలస్యమైతే ఇబ్బంది కలిగేది. ఆర్థిక సంక్షోభం కూడా అప్పట్లో ఉన్నది. ఆ సమయంలో ఈశాన్యరాష్ట్రాలలో ఆసుపత్రిని ప్రారంభించాలని ప్రయత్నాలు జరిగాయి. అప్పుడు లోన్ తీసుకోవాలని మేము తీసుకొన్న నిర్ణయంతో బ్యాంకింగ్

వ్యవస్థతో మాకు కొంత అనుభవం కలిగింది. ఒక పాశ్చాత్య బ్యాంకు నుండి కొంత లోన్ కూడా తీసుకొన్నాము. తర్వాత ఒక జాతీయ బ్యాంకులో వడ్డీరేటు తక్కువగా ఉండటంతో లోన్ మార్చుకున్నాము. అయితే అప్పట్లో పెద్దవారితో మాట్లాడినప్పుడు విరాళాలు ఇవ్వడానికి వారికి మాపై నమ్మకం కుదరలేదు. కానీ మావైపు నుండీ జరిగిన ప్రయత్నాల వల్ల లోన్ తీసుకోవాల్సి వచ్చింది. ఒక పని చేయాలనుకున్నప్పుడు దానికి సంబంధించి తీసుకోవాలిసిన నిర్ణయాలు తప్పకుండా తీసుకోవాలి. లోన్ ద్వారా వ్యాపార అభివృద్ధిని మీరు చేస్తున్నారు. ఈశాన్య రాష్ట్రాల కోసం లోన్ తీసుకుని అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగింది. ఆసక్తి ఉంటే ఏదీ అడ్డు రాదు కదా! ఆ తరువాత కలిసిన టాటా కృష్ణకుమార్‌గారు, కోల్‌కత్తాకు చెందిన పలువురు పారిశ్రామికవేత్తలు, ఈశాన్య రాష్ట్రాలకు చెందిన కొందరు ప్రముఖులు, త్రిపురలోని చీఫ్ సెక్రటరీగా పని చేసిన దామోదర్‌గారు వంటివారు సహకరించారు. అభివృద్ధి అంటే కేవలం డబ్బు మాత్రమే కాదు. దానిని నాణ్యత ద్వారానే చూడాలని ఆయన తన మాటల్లో ఇంతకు ముందు చెప్పారు.


ఇక కుటుంబం విషయానికి వస్తే, భారతదేశంలో కుటుంబం ఒక ప్రధానమైన అంశం. దేవాలయం, కుటుంబం మరియు గ్రామీణం. ఈ మూడు ప్రాంతాల అభివృద్ధి అవసరం. గ్రామీణ ప్రాంతాల్లో దేవాలయాల అభివృద్ధి అంటే ప్రార్థనా స్థలాలు మరియు సాంస్కృతిక కేంద్రాల అభివృద్ధి జరగాలి. అలాగే కుటుంబ సభ్యత, సదాచారాలలో కూడా అభివృద్ధి అవసరం. కుటుంబ సమతుల్యత గురించి ఆలోచన ఉండాలి.

అరుంధతిగారు బెంగాల్ సంస్కృతి, సాంప్రదాయాల గురించి ప్రసంగించారు. నవద్వీపానికి చెందిన గదాధర భట్టాచార్య వంటి ఉద్దండ పండితులు అక్కడి బెంగాల్ వారే. తర్కశాస్త్రం, భక్తి సాహిత్యం, 40 సంస్కారాలతో కూడిన మంచి విలువల నిలయం బెంగాల్ భూమి. నేడు రాష్ట్ర కేంద్రస్థాయి రాజకీయ నాయకత్వంతో పాటు, రాజకీయేతర నాయకత్వం కూడా దేశాభివృద్ధికి ఎంతో ముఖ్యం. మన దానిని నిర్మించడం అవసరం. ప్రభుత్వం చేయలేనివి, ప్రభుత్వం చేయకూడదని అనుకునేవి వదిలేయాలి. కానీ దేశ ప్రయోజనాల, అవసరమైన అంశాల కోసం, భారత అభివృద్ధి కోసం రాజకీయేతర నాయకత్వం అవసరం. అందుకే మేము సాహిత్యాన్ని, శాస్త్రాలను



కూడా అభివృద్ధి చేయాలి అని ఆలోచిస్తున్నాము. భారతదేశంలో సమన్వయం, ఏకాభిప్రాయం, ప్రేమ, ఆప్యాయత మరియు శాంతి నెలకొల్పడానికి దేశ అఖండత, మైత్రీ, సద్భావన కోసం కృషి చేయాలి. ఆదిశంకరులు బాల్యం నుండి 32 ఏళ్ళ వయస్సు వరకు భారతదేశం ఐక్యత, మైత్రి కోసం నేపాల్ దాకా వెళ్ళి కృషి చేశారు. అందుకే భారతీయ భాషలు వేరు కావొచ్చుకానీ భావన, భక్తి ఒక్కటే. ఇక్కడ అందరి ప్రసంగాలు కూడా కుటుంబం, పరిసరాలు మరియు పర్యావరణం గురించి జరిగాయి. ముంబైకి చెందిన సౌత్ ఇండియన్ ఎడ్యుకేషన్ సొసైటీకి చెందిన శ్రీ శంకర్‌గారు 'మధ్య మణి న్యాయం' గురించి ప్రస్తావిస్తూ తత్వశాస్త్రం నుండీ ఫిలాసఫీ, ఫిలాంత్రపి మరియు పీఠం గురించి వివరించారు. ఏదైతే కప్పి ఉంచారో దాన్ని తేదీతో సహా తెరిచారు. ఆ తేదీకి సంబంధించిన విషయాలు ఈ సందర్భంలో చెప్పవచ్చో లేదో అని చూడలేదు.

ముంబై ప్రపంచంతో అనుసంధానించబడిన నగరం. దేశంలో చరిత్రను రికార్డు చేయాడానికి రాజ్యాంగం సవరింపు, అయోధ్య మందిరం, ఒక ప్రత్యేక దేశాన్ని గుర్తించడం లాంటి అంశాలలో శంకర్‌గారి పాత్ర కూడా ఉంది. వారు చెప్పిన 92నాటి సంఘటనలో డిసెంబర్ 25 లేదా 26వ తేదీన వచ్చిన వ్యక్తితో ఆయన కలిసి ఉన్నారు. మహాస్వామివారి కోరిక మేరకు పని ప్రారంభమైనదని



విన్నపం చేశాము. అధికారిక ప్రకటన కూడా వెలువడిందని కాంచీపురములో వారికి తెలిపాము. శ్రీచంద్రశేఖరేంద్రసరస్వతీ మహాస్వామివారు ప్రపంచశాంతి కోసం కృషి చేశారు. భారతదేశ అభివృద్ధితో పాటు ప్రపంచ దేశాలు సుఖశాంతులతో ఉండాలని కోరుకునేవారు. 'జ్ఞానినా ఆచరితుం శక్యం సమ్యక్ రాజ్యాది లౌకికం' అని జనకమహారాజు అన్నట్లుగా మహాస్వామివారు అందరితోను ప్రేమగా ఉండి, తన కర్తవ్యాన్ని నిర్వర్తిస్తూ, భగవద్గీత సందేశాన్ని స్వయంగా ఆచరించేవారు. దేశహితం కోసం వారి మార్గదర్శకత్వం, పారదర్శకత, సమదృష్టి కారణంగా అనేక మంచి కార్యక్రమాలు జరిగాయి.

సాధుసంతులు భవనాలలో ఉండటం అరుదు. గుహలలో ఉండి సమాజానికి సహాయం చేస్తుంటారు. 'గుహాయాం వసంతం స్వభాషా లసంతం జనార్తిం హరంతం శ్రయామో గుహాంతం' అదే విధయంగా ఆదిశంకరాచార్యుల గురుస్థానమైన గోవింద భగవత్పాదుల గుహలో (ఓంకారేశ్వర్‌లో ఉంది) కూర్చుని ప్రపంచశాంతి కోసం తపస్సు చేస్తూ మహాస్వామివారు పడ్డ కష్టం, చేసిన సమన్వయం వల్ల చాలా ప్రయత్నాలు సఫలం అయ్యాయి.

శంకర్‌గారు పీఠం గురించి ఆయన చెప్పాలనుకున్న విషయాలను తన ప్రసంగం ద్వారా తెలియజేశారు. మంచివాగ్ధాటితో అద్భుతంగా ప్రసంగించారు. తన కంపెనీ ద్వారా కంచిపీఠంతో కలిసి అనేక సామాజిక సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఎన్నో మంచిపనులు జరుగుతున్నాయి. ఎల్ అండ్ టీ తరఫున సి.ఎస్.ఆర్ పనులు జరుగుతున్నాయి. దీనికి సంబంధించి ఆయన తన అనుభవాలన్నింటినీ ఈ సభ ముందు ఉంచారు. 'గ్రౌండ్ ప్రెపేర్ చేయడం' గురించి చక్కని మాటలతో శాస్త్రీయ పదాల ద్వారా వివరించారు. ఆయన తన ప్రసంగాన్ని చాలా వరకు సాంకేతిక పదాలను ఉపయోగిస్తూ, ఏ విషయాలను ఆచరించడం వల్ల వాతావరణం బాగుంటుందో ఒక శాస్త్ర చర్చలాగా ఆయన వివరించారు. ధార్మిక పర్యావరణం గురించి, సి.ఎస్.ఆర్ యొక్క అవసరం మరియు దాని ఫలితాలకు ఆయన ప్రాధాన్యత ఇచ్చారు. సి.ఎస్.ఆర్ ప్రాధాన్యతలలో దానం చేయడం ఒక ఎత్తు అయితే మనం చేసే దానం దేశానికి, ధర్మానికి మరియు సమాజానికి ఒక వటవృక్షంలా ఎలా ఉపయోగపడాలి అనే విషయంతో పాటు గరిష్ఠ పుణ్యం మరియు గరిష్ఠ శాంతి ఎలా లభిస్తుందో అనే దాని గురించి ఇక్కడ చెప్పడం జరిగింది. ఈ విషయం గురించి వ్యాపారరంగంలో అనుభవం ఉన్న శేఖర్, బాలకృష్ణన్, అలాగే చెన్నై నుండి ప్రత్యక్ష చారిటబుల్ ట్రస్ట్‌తో అనుబంధం ఉన్న అందరూ కలిసి ఇక్కడ 'ధర్మం చర' కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.


తైత్తిరీయ ఉపనిషత్తులోని 'సత్యం వద ధర్మం చర' అనేది మన దేశపు అత్యంత ముఖ్యమైన వాక్యం. 'న కేవలస్య సత్యస్య వా అనృతస్య జయః పరాజయో వా విద్యతే' అంటే సత్యవంతుడే విజయం సాధిస్తాడు అని శంకరాచార్యులవారు వ్యాఖ్యానం వ్రాశారు. ఆచరణ, భావన, సత్యంతో కూడిన కార్యక్రమాలతో సన్నిహితసంబంధం కలవారికే జయం కలుగుతుంది. ఉపనిషత్తుల అర్థాన్ని ఆదిశంకరాచార్యులవారు చెప్పిన విధంగానే భారతదేశంలో ఆచరణ జరుగుతోంది. వ్యక్తి వేరు ధర్మం వేరు కాదు. వ్యక్తులతో ధర్మానికి, ధర్మంతో వ్యక్తులకు ఎల్లప్పుడూ సంబంధం ఉంటుంది. ఇది ఒక భావన మాత్రమే. మనం ఆచరణపై దృష్టి పెట్టాలి. ప్రచారం కంటే ఆచరణకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చే సమాజం, సంస్కృతి, నాగరికత మనది. మౌనం, ఆచరణ ద్వారానే మనకు విజయాలు లభిస్తాయి. భారతీయ సనాతన సంస్కృతిలో శాంతి

ప్రధానమైనది. ఆత్మగుణాలకే ప్రాముఖ్యత ఉంటుంది. జీవితాన్ని సాధ్యమైనంత వరకు మంచిపనుల కోసం వినియోగించడానికి భారత్ అందించినంత మార్గదర్శకత్వం మరెక్కడా లభించదు. మానవత్వాన్ని భారత్ నేర్పినంతగా మరే నాగరికత నేర్పించి ఉండదు. మన ధర్మం ఎంతో శాంతియుతమైనది. మనం వ్యాపారం, పరిపాలన, బోధన చేసినా సేవలు కూడా అందిస్తాం. మన సంస్కృతిలో వ్యాపారంలో ధర్మం ఉంటుంది కానీ ధర్మంలో వ్యాపారం ఉండదు. అభివృద్ధికి కొంత ఆలస్యమైనా ఎటువంటి దుష్ప్రభావాలు ఉండవు.


1000 సంవత్సరాలుగా మన దేశం భౌతిక, ఆర్థిక, రాజకీయ, విశ్వాసాల మీద జరిగిన పోరాటాలను తట్టుకుని మనం ఒక స్థిరత్వాన్ని కలిగి ఉన్నాము. అది మన సంస్కృతిలో, విలువలలో, కుటుంబాలలో, గ్రామాలలో, భావాలలో, ఆలోచనలలో ఉన్న స్థిరత్వం. మనదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత రాజ్యాంగంలో పొందుపరచిన కొన్ని అంశాల వివరాలు శంకర్‌గారు మీకు ఇచ్చారు. ధర్మం ద్వారా పవిత్రతను కాపాడుతూ దేశంలో ప్రగతి, పేదరికాన్ని పారద్రోలడం, ప్రజాభివృద్ధి, వ్యాధి నిర్మూలనము అన్ని విషయాల మీద దీర్ఘకాలిక కృషి అవసరం.

75 ఏళ్ళ స్వతంత్రభారత పాలనలో మేము కూడా ఎన్నో పనులు చేశాము. ఇప్పుడు కేవలం ఒక ప్రభుత్వం ఐదేళ్ళపాటు ఉండటమే విజయం అన్నట్లు అయిపోయింది. ఆర్థికరంగంలోం సైన్సులో విజయాలు సాధిస్తున్నాము కానీ దానితోపాటు ధార్మిక భావనలో కూడా అభివృద్ధి సాధించినప్పుడే శాశ్వతమైన పురోగతి సాధ్యమవుతుంది. అందుకే చట్టం, పరిపాలన, వ్యాపారాలలో ధర్మంతో సంబంధాన్ని పెంచడానికి కృషి చేయాలి. సెక్రటేరియట్ నుండి సర్వీస్ సెక్టార్, మ్యానుఫ్యాక్చరింగ్ సెక్టార్, మార్కెటింగ్ సెక్టార్ ఇలా అన్ని రంగాలలో ధర్మం యొక్క ప్రాధాన్యతను పెంచినప్పుడే దేశం సురక్షితంగా సుభిక్షంగా ఉంటుంది. ధర్మప్రచారం అనేది కేవలం కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు మాత్రమే పరిమితమైన విషయం కాదు. ఆ అంశంలో 1965 మరియు 1971లో తీసుకున్న నిర్ణయాలలో కూడా ఆశ్చర్యకరమైన విషయాలు ఉన్నాయి.

దేశం మనదని నమ్ముతాం కాబట్టే 1960, 65, 71లో సరిహద్దుల విషయంలో ఏవైతే సర్దుబాట్లు జరిగాయో, మన



అధికారం ఉన్నచోట నుండి కూడా వెనక్కి రావాల్సి వచ్చింది. మన చేతిలో ఉన్నదాన్ని కూడా వదిలేసి రావడం అనేది చరిత్రలో ఎక్కడా కనిపించదు. అప్పుడు జరిగిన దాని గురించి ఇప్పుడు ఈ సందర్భంలో చర్చించడం తగదు. మనం ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాలకు, అలజడి సృష్టించే దేశాలకు, దూరంగా ఉన్న దేశాలకు, వాటి వద్ద ఉన్న ట్రంప్ కార్డులకు గౌరవం ఇస్తాము. కానీ వారు కూడా భారతదేశ అస్తిత్వాన్ని గౌరవించాలి. మన ప్రాముఖ్యతను ఆదాయాన్ని పెంచుకున్నప్పుడే ఆ గౌరవం లభిస్తుంది. దానికోసం మనకు ఆర్థికనీతి కూడా అవసరం. ఆర్థికం ధర్మానికి ఉపయోగపడాలి. ధర్మం ఆర్థికం యొక్క ప్రగతికి ఉపయోగపడాలి.



దేశంలో భౌతిక, ఆధ్యాత్మిక పురోగతులు సమయం వృధా చేయకుండా చేయాలి. భవిష్యత్తులో చేయలేము. కంప్యూటర్లపై, సెమీకండక్టర్లపై దృష్టి ఉంది కానీ సంస్కృతిపై కూడా దృష్టి పెట్టాలి. కుటుంబ విలువలతో కూడిన నిరాడంబర జీవనశైలి ఉండాలి. పేదరికాన్ని తొలగించాలి. ఆడంబరాలను, విలాసాలను తగ్గించుకోవాలి. పని చేయని వారిని పని చేసేలా ప్రోత్సహించాలి. కేవలం కూర్చుని తింటే కుదరదు. కష్టపడి పనిచేసే అలవాటును పెంచుకోవాలి. మేము ఆంధ్ర పర్యటనలో 'ఉచితం' సమంజసంగా ఉండాలి అని చెప్పాము. ఎవరికైతే అవసరమో వారికే అది అందాలి. మనదేశంలో ఉన్న దివ్యాంగులు, పుట్టుకతోనే కొన్ని సమస్యలతో పుట్టే పిల్లలు – ఇలాంటి వారికి ఉచితం అవసరం. చిన్నపిల్లలకు వచ్చే కఠినమైన వ్యాధులను నిర్మూలించడమే మన ప్రాధాన్యత కావాలి. అందుకే మన ప్రగతి సేవకు ఉపయోగపడాలి. ఇప్పుడున్న స్థిరత్వాన్ని మన శక్తిగా మార్చుకుని దాని ద్వారా సేవ చేయాలి.

ఇక వాణిజ్యం గురించి మాట్లాడితే ముంబై మనదేశ ఆర్థిక రాజధాని. మన దేశం వ్యాపారంలో, సాంకేతికత, సాంప్రదాయంలో ముందుండాలి. ఈ మూడింటి మధ్య సమన్వయం కుదిరి ఒక 'త్రివేణి' కావాలి. భారతీయ ఐక్యత కంచిపీఠం యొక్క ముఖ్య ఉద్దేశ్యం. కంచిపీఠం తమిళనాడులో ఉన్నప్పటికీ దేశ ప్రగతి కోసం కృషి చేస్తోంది. పీఠం ఎడ్మినిస్ట్రేషన్ ఎక్కడ అత్యవసరమో దానికి ప్రాధాన్యత ఇస్తుంది. భారతదేశ తూర్పుభాగంలో ఆరోగ్య సేవలకు ప్రాముఖ్యతను ఇచ్చాము. ఒడిశాలో కంటి ఆసుపత్రి ఉంది. బెంగాల్‌లో శంకర నేత్రాలయ శాఖ ఉంది. సిలిగురిలో జాతీయ భద్రత దృష్ట్యా ఉన్న 'చికెన్ నెక్' ప్రాంతంలో సంస్కృత పాఠశాలకు మద్దతు ఇచ్చాము. సరిహద్దులో ఉన్న సిక్కింలో సంస్కృత పాఠశాలలు, దేవాలయాలు, విద్య కోసం ప్రోత్సాహం అందిస్తున్నాము. గ్యాంగ్‌టక్, మేఘాలయలో మంచి పాఠశాలలు నడుపుతున్నారు. గౌహతిలో కంటి ఆసుపత్రి ఉంది. పూర్వ తిరుపతిలో బాలాజీ ఆలయం ఉంది. అక్కడ కూడా సంస్కృత పాఠశాలను ప్రారంభించాము. మేము దక్షిణ భారతదేశంలో బహుశా కొత్త ఆలయాలు నిర్మించము. ఉన్న ఆలయాలనే మేము పునరుద్ధరిస్తాము. దేశంలో మౌలిక సదుపాయాలు, ప్రాజెక్టులు ఎలా ఉంటాయో అలాగే ఆలయాలకు సంబంధించి సాంస్కృతిక మౌలిక సదుపాయాల కోసం మేము పని చేస్తాము. మాది ఒక మతపరమైన మౌలిక సదుపాయాల కార్యక్రమం. అందుకే ఆలయాలను నిర్వహించడానికి ప్రతి పంచాయతీలో ఒక పండితుడు ఉండాలి. ప్రతి ఆలయం తిరుపతిలా ఉండాలి. మీరు గ్రామాభివృద్ధికై వైఫై కనెక్టివిటీ కోసం మీరు ప్రయత్నిస్తే, మేము వేదం, మంచిఆహారం, శాస్త్రీయసంగీతం, భజన కీర్తనలు, గోసంరక్షణ, పుణ్యక్షేత్రాల అనుసంధానం, దేశీయ పర్యాటకం, మైక్రో చారిటీ కోసం కృషి చేస్తున్నాము. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి ఉంటేనే దేశాభివృద్ధి. కాబట్టి దేశాభివృద్ధి, సంస్కృతిలో పురోగతి సాధించడం కోసం మా ప్రయత్నం ఉంటుంది. కుటుంబ విలువలు కాపాడడం కోసం వివాహమై 50 సంవత్సరాలు పూర్తయిన దంపతులను అభినందించి, ఆశీర్వదించడానికి కంచిలో ఒక కార్యక్రమం జరిగింది. మా తరఫున ఫ్యామిలి కన్సల్టెన్సీ సర్వీసెస్ ఇలాంటి పనులు చేస్తుంది. మా ఉద్దేశ్యం దీర్ఘకాలిక స్థిరత్వం కోసం పనిచేయడమే. ఈశాన్య భారతంలోని అరుణాచలంలో పర్యాటకాన్ని ప్రోత్సహించాము. ప్రతిఏటా మకరసంక్రాంతి

సమయంలో అక్కడ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తాము. అండమాన్‌లో కొన్ని కార్యక్రమాలు మొదలు పెట్టాలి. సరిహద్దు ప్రాంతాలలో అవగాహన కల్పించే మంచి సేవాకార్యక్రమాలు జరగాలి. మిజోరంలోని ప్రజల కోసం శంకరహార్ట్ ఫౌండేషన్ ద్వారా అక్కడ అవసరమైన వారికి చెన్నైలో గుండె ఆపరేషన్లు చేస్తారు. కనెక్టివిటీ కష్టంగా ఉండే మిజోరంలోని ఐజ్వాల్ వంటి ప్రాంతాల నుండి ప్రజలు అక్కడికి వస్తారు. కంచి కామకోటి పీఠం యొక్క నిత్య పూజా కార్యక్రమాలు, చంద్రమౌళీశ్వర అభిషేకం, మహాత్రిపురసుందరీ పూజ, నిత్య ఆచార సంప్రదాయాలు ప్రతిరోజూ జరుగుతూనే ఉంటాయి. కానీ సేవ విషయానికి వస్తే దేశం, భాష, అన్న భేదం లేకుండా కంచి కామకోటి పీఠం 'వసుదైక కుటుంబం' అనే భావనను సంపూర్ణంగా పాటిస్తుంది.

అబ్దుల్ కలాంగారు కంచిపీఠంతో అనుబంధం కలిగి ఉండేవారు. ఒక సందర్భంలో పుణ్యాత్మ, పుణ్య అధికారి, పుణ్యనేత విషయాల గురించి ఆయన ముంబైలోనే చర్చించారు. దానిని ఇప్పుడు మేము చెన్నైలో ప్రారంభించాము. అటువంటి ఐఏఎస్, ఐపిఎస్ అధికారులను సిద్ధం చేయడానికి మహాస్వామివారే ఆ సంస్థను ప్రారంభించారు.

కంచిపీఠానికి 20 రాష్ట్రాలలో ఆలయాలు, వైద్యనిలయాలు ఉన్నాయి. మన దేశాభివృద్ధి కోసం నిధుల సేకరణ ఒక సదుద్దేశ్యం. దానితోపాటు 'ఫెయిత్ రైజింగ్' ఉండాలి. అంటే దేశం, ధర్మం, సమాజం పట్ల నమ్మకం ప్రేమ, మైత్రి కలిగి ఉండాలి. ప్రతి వ్యక్తికి వ్యక్తిత్వ నిర్మాణం, వికాసం జరగాలి. దానికోసమే ఈ 'ధర్మం చర' కార్యక్రమం నిర్వహిస్తున్నాము. 'సత్యమేవ జయతే' అనే సూత్రంతో పాటు అభివృద్ధి సాధించడమే మన ఉద్దేశ్యం. ధర్మప్రచారం ప్రపంచ వ్యాప్తంగా జరగాలి. ప్రపంచ దేశాల్లోనూ మన సామాన్య ధర్మం, పూజా విధానాలు, అద్వైతతత్త్వం ప్రచారం కావాలి. భారతభూమి సాధుసంతుల, ఋషీశ్వరుల భూమి. భగవంతుని అవతార భూమి. వివేక చూడామణిలో చెప్పినట్లుగా మానవత్వ సందేశం ప్రపంచ దేశాలకు చేరడం ముఖ్యం. కొన్ని నిర్ణయాలు సాత్వికంగా మరికొన్ని నిర్ణయాలు నిష్ఠతో తీసుకోవాల్సి ఉంటుంది. ఈ సమయంలో వ్యక్తిత్వ, వ్యక్తిగత అభివృద్ధి జరగాలి. మేము విజ్ఞానశాస్త్రానికి (సైన్స్‌కు) వ్యతిరేకం కాదు. సైన్స్ ద్వారా సాధ్యమయ్యే మందులు, టెక్నాలజీ ఇతరమైన వాటన్నంటిని స్వీకరిస్తాము. అందుకే ట్రేడ్



(వ్యాపారం), ట్రెడిషన్ (సాంప్రదాయం), టెక్నాలజీ (సాంకేతికత) – ఈ మూడింటి సమన్వయంతో దేశంలో శాంతి, సుభిక్షం కోసం సాధ్యమైనంత కృషి జరగాలి. అప్పుడే మనకు లభించిన స్వాతంత్ర్యానికి సార్థకత లభిస్తుంది. స్వాతంత్ర్యం అన్నది అధికారం మాత్రమే కాదు. మన పొరుగుదేశాలతో భారతదేశానికి మంచి సంబంధాలు ఉండాలి. మనం వారికి సహాయం చేయగల సామర్థ్యం కలిగి ఉండాలి. దేశంలో పేషెన్స్ (ఓర్పు) వుండాలి కాని మనం పేషెంట్ (రోగి) కాకూడదు.

మన దేశంలో విద్య, విజ్ఞానం, ధర్మంలో ప్రగతి ఉండాలంటే ప్రతివ్యక్తి అందించే సహకారం ఎంతో ముఖ్యం. పెట్టుబడుల కోసం పారిశ్రామిక పెద్దల సహకారం కూడా అవసరం. 'అమృత బిందువు ఆనంద సింధువు' అంటారు. ముంబైలో వున్న మీరందరూ ఎంతో బిజీగా ఉన్నప్పటికీ సమయాన్ని కేటాయించటం సంతోషంగా ఉంది. ధనసహాయం చేసినా దానితోపాటు మీ అమూల్యమైన సమయం ఇవ్వడమనేది సంతోషకరమైనది.

దేశ ప్రగతి వ్యవసాయం, విద్య, హస్తకళలు, సంగీతం, నృత్యం, ఇలా అన్ని రంగాలలో ఉండాలి. జూన్ నెలలో బీహార్ – నేపాల్



సరిహద్దులో ఒక కంటి ఆసుపత్రిని ప్రారంభించాలని ఆలోచిస్తున్నాము. ప్రధానమంత్రిగారి ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి అనుమతించబడి పాట్నాలో కూడా కంటి ఆసుపత్రికి భూమిపూజ జరిగింది. భారదేశంలో వేదాలు, శాస్త్రాలు, దేవాలయాల కోసం పని జరుగుతున్నది. మధ్య భారతదేశంలోని అయోధ్య ఆలయం భవ్యంగా తయారైంది. ఇక్కడి పండితులను ధార్మిక అపేక్షలకు అనుగుణంగా ఆధ్యాత్మిక జ్ఞానం కలిగి, బహుళ నైపుణ్యాలు గలవారిగా సిద్ధం చేయాలి. మన తత్త్వశాస్త్రం, ధార్మిక చింతనను ప్రజలకు అందించాలి అనే ఆలోచనతో ప్రతి గ్రామాన్ని ధర్మంతో అనుసంధానించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. అందుకోసం అయోధ్య పరిసర ప్రాంతాలల్లో కూడా మల్టీ స్కిల్ పూజారి 'పురోహిత్ కళ్యాణ్ యోజన'ను చేపడుతున్నాము. మీరందరూ సాధ్యమైనంత వరకు భాగస్వాములై మనదేశంలో వ్యతిరేకతను, పేదరికాన్ని తొలగించి ధర్మాన్ని పెంపొందించి దేశానికి ప్రగతి మరియు శాంతిని తీసుకురావాలి.

'సమృద్ధం అమృతం' అని ప్రాచీన వేదాలలో శాంతి, సమృద్ధి మరియు జ్ఞానం కోసం ఒక వాక్యం చెప్పబడింది. అటువంటి జ్ఞానం కోసం ఏర్పాటు చేసిన ఈ సభ చాలా సుందరంగా మాకు ఎంతో కొత్తగా ఉంది. మేము సాధారణంగా గుడికి, కుంభమేళాలకు వెళతాము. కాని ఈ బిఎస్‌సికి రావడం అనేది కొత్త విషయం. 'లోకా సమస్తా సుఖినోభవంతు' అనేది మన ఏకైక లక్ష్యం. మీరు ఆ దిశగానే పని చేస్తున్నారు అని ఆశిస్తున్నాము. ప్రభుత్వం ద్వారా ప్రజల కోసం కొన్ని పనులు జరుగుతాయి. అలాగే ధర్మం ద్వారా కొన్ని పనులు మా ద్వారా జరుగుతాయి. అందరి ఉద్దేశ్యం 'సత్సంకల్పం' అయ్యి, దేశం ఆధ్యాత్మిక దిశలోనూ, ఆర్థిక రంగంలోనూ పురోగమించాలి. మంచి వ్యక్తి దగ్గర శక్తి ఉండటం చాలా అవసరం. ప్రపంచంలో భారతదేశం ఒక మంచి శక్తి. అందుకే భారతదేశం వద్ద అధికారం ఉండటం, భారతదేశం ఆర్థిక సామర్థ్యాన్ని కలిగి ఉండటం ప్రపంచ శాంతికి అవసరం. రెస్పాన్సిబిలిటీ, రెస్పెక్ట్, రెవెన్యూ, మరియు రిగార్డ్ – ఇవన్నీ భారతదేశానికే ఉండాలి. వ్యక్తి మనసులో అహంకారం, గర్వం ఉండకూడదు కానీ దేశానికి తగిన గౌరవం, గర్వం ఉండాలి. హిందూ మతం, సంస్కృతి పట్ల గర్వపడాలి. మనదేశం అగ్రగామి ఆర్థికశక్తిగా ఎదగడానికి ప్రయత్నం ఉండాలి.

సంస్కృతి, కుటుంబ విలువలు, శాంతి, సత్యం, శ్రద్ధ, స్నేహం, బాధ్యత మరియు నిజాయితీ గల భారతదేశంలో మెరిట్ (ప్రతిభ), మెచ్యూరిటీ (పరిణతి), మరియు మాగ్నానిమిటీ (ఉదారత) పుష్కలంగా ఉన్నాయి. కరోనా సమయంలో కూడా 100 దేశాలకు మందులు పంపాము. మనకు కొంచెం కష్టమైనా సరే, ప్రపంచ శ్రేయస్సు కోసం మన ప్రజలు పని చేస్తారు. ఆ విషయమే మనకు గర్వకారణం. కాషాయంలో ఉన్నా వ్యక్తిగతంగా కేవలం కాషాయానికే పరిమితం కాకూడదు. వినయం, భక్తి ద్వారా మంచి ఆలోచనలను ప్రచారం చేస్తూ, తద్వారా మరింత శక్తివంతమైన శాస్త్రీయమైన భారతదేశాన్ని నిర్మించాలి. నాగరిక సమాజాన్ని రక్షించడానికి మరియు ప్రపంచానికి చాటిచెప్పడానికి ఇటువంటి ధార్మిక కార్యక్రమాలు ఉపయోగపడతాయి. ఇక్కడ సమావేశమైన వారందరూ కేవలం వ్యక్తులు మాత్రమే కాదు ఒక్కో సంస్థకు ముఖ్య అధ్యక్షులు. అందుకే మీ మధ్య చెప్పిన ఈ విషయాలు మీ ద్వారా ప్రజల వరకు చేరడానికి దోహదపడతాయని ఆశిస్తున్నాము. ముంబై అభివృద్ధి అనేది భారతదేశ ఆర్థికప్రగతికి నిదర్శనంగా ఉండాలి. ప్రభాదేవి, గణేశుడు, మహాలక్ష్మీ అమ్మవారు కొలువై ఉన్నందున మేము ప్రవచనాన్ని లక్ష్మీ స్తుతితో ప్రారంభించాము. మీ అందరిపై భగవంతుని ఆశీస్సులు ఉండాలని మీ ద్వారా మంచి పనులు జరగాలని ఆశిస్తున్నాము.

హరహర శంకర జయజయ శంకర

# జగద్గురు యాత్రా విశేషాలు






## పూజ్య శ్రీ శంకరాచార్య స్వామివారి కర కమలాలచే నేత్ర ఆసుపత్రి ప్రారంభం

**30-04-2026 :** ఈ రోజు బీహార్ రాష్ట్రంలోని సహర్సా పట్టణంలో నూతనంగా నిర్మించబడిన లికాంచి గురుపరంపర శంకర నేత్ర ఆసుపత్రిని పూజ్య శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి శంకరాచార్య స్వామివారు ప్రారంభించి ఆశీర్వదించారు.

ఈ కార్యక్రమంలో కేంద్ర వస్త్ర శాఖ మంత్రి శ్రీ గిరిరాజ్ సింగ్ గారు, బేగుసరాయ్ లోక్‌సభ సభ్యులు, మహారాజ్‌గంజ్ ఎంపీ శ్రీ సిగ్రీవాల్ గారు, సహర్సా మేయర్, జిల్లా కలెక్టర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగద్గురు ఆది శంకరాచార్య స్వామివారు తమ నలుగురు శిష్యులతో కూడిన అందమైన కుడ్యచిత్రాన్ని (మ్యూరల్) మరియు ఆసుపత్రి ప్రారంభోత్సవాన్ని స్మరించుకునే శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.

మునుపటి రాత్రి కురిసిన భారీ వర్షాల కారణంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికను మార్చి, ఆది శంకరాచార్యుల చిత్రపటాన్ని నేపథ్యంగా ఉంచి ఆసుపత్రి ముఖద్వారం వద్దనే కార్యక్రమాన్ని నిర్వహించారు.

శంకర నేత్ర ఆసుపత్రి ట్రస్టీ, విశ్రాంత వింగ్ కమాండర్ శ్రీ శంకర్ గారు ఆసుపత్రిలోని ఆధునిక వైద్య సదుపాయాల గురించి వివరించారు. శ్రీ సిగ్రీవాల్ గారు బీహార్ ప్రజలకు ఈ ఆసుపత్రి ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. శ్రీ గిరిరాజ్ సింగ్ గారు ధర్మం, సేవాభావం, సమాజం మరియు ప్రభుత్వం అనే నాలుగు స్తంభాలు ఏకమైతే ప్రజలకు అంకితమైన ఇలాంటి మహోన్నత సంస్థలు ఆవిర్భవిస్తాయని అన్నారు. ఆది శంకరాచార్యులు మరియు మండన మిశ్రుల సందర్భంలో కాంచి-బీహార్‌ల మధ్య ఉన్న ప్రాచీన సంబంధాన్ని ఆయన ప్రస్తావించారు. అలాగే మహిషిలో గురుకుల విధానంలో యువతకు విద్యను అందించే పాఠశాలలను స్థాపించాలని విజ్ఞప్తి చేశారు.

అనంతరం ఆశీర్వచనం చేసిన పూజ్య శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి శంకరాచార్య స్వామివారు, ఆది శంకర భగవత్పాదుల ఉపదేశానుసారం లివిద్య, వైద్యం, వేదంలి కాంచి కామకోటి పీఠం చేపడుతున్న ప్రధాన సేవా రంగాలని వివరించారు. సంస్కృతి పరిరక్షణలో బీహార్ రాష్ట్రం









ఎంతో ముందంజలో ఉందని స్వామివారు అభినందించారు.

ధర్మాన్ని, భారతీయ జీవన విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని స్వామివారు పిలుపునిచ్చారు. నేటి కాలంలో ఉపాధి కోసం ఆధునిక విద్య, కృత్రిమ మేధస్సు (AI) వంటి నూతన విజ్ఞానాన్ని అభ్యసించడం అవసరమే అయినప్పటికీ, భారతీయ సంస్కృతి, ధర్మం మరియు సదాచార విలువలపై దృఢమైన పునాది కలిగిన సంస్కారవంతులుగా ఎదగడం మరింత ముఖ్యమని పేర్కొన్నారు.

“lసర్వేంద్రియాణాం నయనం ప్రధానంl” అని శాస్త్రవాక్యాన్ని ఉటంకిస్తూ, నేత్రం మానవునికి అత్యంత ముఖ్యమైన ఇంద్రియమని స్వామివారు తెలిపారు. దేశవ్యాప్తంగా ఇరవైకి పైగా ఆసుపత్రుల ద్వారా శంకర నేత్ర ఆసుపత్రుల సమూహం అత్యుత్తమ నేత్ర వైద్య సేవలను అందిస్తోందని పేర్కొన్నారు. సహర్సా మరియు పరిసర ప్రాంతాలతో పాటు నేపాల్ సరిహద్దు ప్రాంతాల ప్రజలకు కూడా ఈ నూతన ఆసుపత్రి ఎంతో మేలు చేస్తుందని, దూర ప్రాంతాలకు వైద్యం కోసం వెళ్లాల్సిన అవసరాన్ని తగ్గించి ప్రజల సమయం, వ్యయాన్ని ఆదా చేస్తుందని అన్నారు.

చంద్రమౌళీశ్వర స్వామి, శ్రీ మహాత్రిపురసుందరి సమేత శ్రీ మహాగణపతులను స్మరిస్తూ, సమస్త ప్రజలకు శాంతి, ఆరోగ్యం, ఐశ్వర్యాలు కలగాలని పూజ్య స్వామివారు ఆశీర్వదించారు.

అంతకుముందు పూజ్య స్వామివారు ఆసుపత్రిని సందర్శించి అక్కడి వైద్య సదుపాయాలను పరిశీలించారు.







**30 ఏప్రిల్ 2026** సాయంత్రం పూజ్య శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి శంకరాచార్య స్వామివారు శ్రీ కాశీ విశ్వనాథ మందిరాన్ని దర్శించి, పరమేశ్వరునికి విశేష పూజలను సమర్పించారు.





**11 మే 2026న** కాంచీపురంలోని శ్రీమఠంలో పూజ్య శ్రీ సత్య చంద్రశేఖరేంద్ర సరస్వతి స్వామివారి జయంతి మహోత్సవం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది. మే 9న ప్రారంభమైన ఈ మూడు రోజుల మహోత్సవంలో అనేక ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. మహోత్సవం చివరి రోజైన మే 11 ఉదయం ఇరువురు ఆచార్యుల సన్నిధిలో వేదపారాయణం, ఋగ్వేద సంహితా హవనం, ఇష్టి, రుద్రహోమం మరియు పూర్ణాహుతి కార్యక్రమాలు వైదిక సంప్రదాయానుసారం నిర్వహించబడ్డాయి. అనంతరం కలశతీర్థాన్ని బృందావనాల వద్ద సమర్పించి విశేష పూజలు నిర్వహించారు.

శ్రీ కాంచి కామాక్షి అమ్మవారి దేవస్థానం మరియు ఇతర దేవాలయాల నుండి తీసుకువచ్చిన ప్రసాదాలను పూజ్య శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి శంకరాచార్య స్వామివారికి మరియు పూజ్య శ్రీ సత్య చంద్రశేఖరేంద్ర సరస్వతి శంకరాచార్య స్వామివారికి సమర్పించారు.

ఈ మహోత్సవాలలో పాల్గొనుటకు వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ ప్రార్థనలను సమర్పించారు. మూడు రోజులపాటు సంగీత సమర్పణ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. కాంచీపురంలో అన్నదాన సేవ కూడా నిర్వహించబడింది.

ఈ జయంతి మహోత్సవాన్ని శ్రీమఠ శాఖలు మరియు ఇతర కేంద్రాలలో కూడా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.








**13 మే 2026న** కాంచీపురంలోని శ్రీమఠంలో ఉన్న బృందావనాల వద్ద పూజ్య శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి శంకరాచార్య స్వామివారు మరియు పూజ్య శ్రీ సత్య చంద్రశేఖరేంద్ర సరస్వతి శంకరాచార్య స్వామివారు పుష్పాంజలి సమర్పించారు.




పుష్కర మహోత్సవాలలో శ్రీ కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు పూజ్యశ్రీ శంకర విజయేంద్ర సరస్వతి శంకరాచార్య స్వామివారు ముఖ్య అతిథిగా పాల్గొని పుష్కరాల ప్రారంభాన్ని మంగళప్రదంగా చేశారు.

మే 21వ తేదీ ఉదయం బ్రహ్మముహూర్తంలో పూజ్యశ్రీ స్వామివారు కాళేశ్వరం త్రివేణి సంగమంలో తొలి పవిత్ర పుష్కర స్నానం ఆచరించారు. గోదావరి, ప్రాణహిత మరియు అంతర్వాహినిగా ప్రవహించే సరస్వతీ నదుల సంగమంగా ప్రసిద్ధి చెందిన ఈ పుణ్యక్షేత్రంలో స్వామివారు నదీ హారతి మరియు ఇతర ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొని భక్తులకు ఆశీర్వచనాలు అందజేశారు.

'దక్షిణ కాశీ'గా ఖ్యాతిగాంచిన కాళేశ్వర క్షేత్రంలో వెలసిన శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామివారిని పూజ్యశ్రీ స్వామివారు దర్శించి ప్రత్యేక పూజలు సమర్పించారు.





**2026 మే 23,** శనివారం నాడు తెలంగాణ రాష్ట్రంలోని యాదాద్రి భువనగిరి జిల్లాలోని యాదగిరిగుట్టలో జగద్గురు పూజ్యశ్రీ శంకర విజయేంద్ర సరస్వతి శంకరాచార్య స్వామివారి దివ్యానుగ్రహం మరియు సన్నిధానంలో మహత్తర వేద పాఠశాల నిర్మాణానికి భూమిపూజ నిర్వహించబడింది.

ఈ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు పూజ్యశ్రీ శంకరాచార్య స్వామివారిని దర్శించి వారి ఆశీర్వాదాలను పొందారు. అనంతరం రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు మరియు భక్తుల సమక్షంలో వేద పాఠశాల నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం నిర్వహించబడింది.



శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి సమీపంలోని పెద్దగుట్ట ప్రాంతంలో ఈ వేద పాఠశాల నిర్మించబడనుంది. సుమారు 15 ఎకరాల విస్తీర్ణంలో రూ. 43.80 కోట్ల అంచనా వ్యయంతో నిర్మితమవుతున్న ఈ విద్యాసంస్థ వేద విద్య, సనాతన ధర్మ పరిరక్షణ, ప్రచారం మరియు అధ్యయనానికి ఒక ప్రముఖ కేంద్రంగా రూపుదిద్దుకోనుంది.

ఈ వేద పాఠశాల యాదగిరిగుట్టలో ఆలయ మౌలిక సదుపాయాలు మరియు భక్తుల సౌకర్యాల అభివృద్ధి కోసం చేపట్టిన రూ. 99.55 కోట్ల సమగ్ర అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా నిర్మించబడుతోంది.

---

**2026 మే 28న** కాంచీపురంలో ప్రారంభమైన శ్రీ వరదరాజ స్వామివారి బ్రహ్మోత్సవాల తొలి రోజు సందర్భంగా, సింహవాహనంపై అలంకృతులై విహరిస్తున్న శ్రీ వరదరాజ స్వామివారి ఉత్సవమూర్తిని పూజ్యశ్రీ శంకర విజయేంద్ర సరస్వతి శంకరాచార్య స్వామివారు మరియు పూజ్యశ్రీ సత్య చంద్రశేఖరేంద్ర సరస్వతి స్వామివారు దర్శించుకున్నారు.



ఈ సందర్భంగా వేదపండితుల మంగళకర వేదఘోషాల మధ్య స్వామివారికి ప్రసాదం సమర్పించబడింది. బ్రహ్మోత్సవ వైభవాన్ని తిలకించేందుకు పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు దివ్యమైన ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తిపారవశ్యంతో పాల్గొన్నారు.

కాంచీపురంలో వైభవంగా జరుగుతున్న శ్రీ వరదరాజ స్వామివారి బ్రహ్మోత్సవాలు భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని ప్రసాదించాయి.

**2026 మే 29న,** పూజ్యశ్రీ శంకర విజయేంద్ర సరస్వతి శంకరాచార్య స్వామివారు కాంచీపురం సమీపంలోని ఏనాత్తూరులో ఉన్న శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి విశ్వ మహావిద్యాలయం (SCSVMV) ప్రాంగణంలో నూతనంగా నిర్మించబడిన శిల్ప పాఠశాల భవనాన్ని ప్రారంభించి ఆశీర్వదించారు.

ఆలయ శిల్పకళా సంప్రదాయాల పరిరక్షణ మరియు ప్రోత్సాహం కోసం ఏర్పాటు చేయబడిన ఈ శిల్ప పాఠశాలలోని ప్రదర్శన విభాగం, తరగతి గదులు, శిక్షణా కేంద్రాలు మరియు ఇతర సదుపాయాలను పూజ్యశ్రీ స్వామివారు సందర్శించి పరిశీలించారు. అనంతరం విద్యార్థులు, ఆచార్యులకు తమ అనుగ్రహాశీస్సులను అందజేశారు.

ఈ కార్యక్రమం పూజ్యశ్రీ స్వామివారి 44వ సన్యాస స్వీకార దినోత్సవం సందర్భంగా నిర్వహించబడింది. గ్రిగోరియన్ క్యాలెండర్ ప్రకారం 1983 మే 29న పూజ్యశ్రీ స్వామివారు సన్యాసాశ్రమాన్ని స్వీకరించిన పుణ్యస్మృతిని పురస్కరించుకొని ఈ వేడుకలు నిర్వహించబడ్డాయి.

భారతీయ దేవాలయ శిల్పకళా సంప్రదాయాలను భావి తరాలకు అందించాలనే లక్ష్యంతో స్థాపించబడిన ఈ శిల్ప పాఠశాల, సంప్రదాయ శిల్ప విద్యాభ్యాసానికి ఒక ముఖ్యమైన కేంద్రంగా రూపుదిద్దుకుంటోంది.





**2026 మే 29న** పూజ్యశ్రీ శంకర విజయేంద్ర సరస్వతి శంకరాచార్య స్వామివారు కాంచీపురం సమీపంలోని ఏనాత్తూరులో ఉన్న శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి విశ్వ మహావిద్యాలయం (SCSVMV) ప్రాంగణంలోని అన్వీక్షికీ మహిళా న్యాయ విద్యాలయంలో చేపట్టబడిన ఆధునిక మౌలిక సదుపాయాల అభివృద్ధి మరియు డిజిటల్ పరివర్తన కార్యక్రమాలను ప్రారంభించి ఆశీర్వదించారు.

ఈ సందర్భంగా పూజ్యశ్రీ స్వామివారు స్మార్ట్ తరగతి గదులు, మూట్ కోర్టు, డిజిటల్ ల్యాబ్, సెమినార్ మరియు కాన్ఫరెన్స్ సదుపాయాలు, లీగల్ ఎయిడ్ క్లినిక్ తదితర సౌకర్యాలను సందర్శించి పరిశీలించారు. అనంతరం విద్యార్థినులు, అధ్యాపకులకు








తమ ఆశీర్వచనాలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో మద్రాస్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ కె.ఆర్. శ్రీరామ్‌గారు, మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ అనితా సుమంత్ గారు, కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రీ ఇంద్రేశ్‌గారు, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జ్యోతిర్మయి ప్రతాప గారు, కాంచీపురం జిల్లా న్యాయవ్యవస్థకు చెందిన అధికారులు, న్యాయవేత్తలు, బీఎస్ఈ సీఎండీ శ్రీ సుందరరామన్ గారు, విద్యావేత్తలు, భక్తులు మరియు ప్రముఖులు పాల్గొన్నారు.

అనంతరం పూజ్యశ్రీ శంకరాచార్య స్వామివారు అనుగ్రహ భాషణం చేసి, విద్య, నైతిక విలువలు, న్యాయం మరియు సమాజసేవల మధ్య ఉన్న అవినాభావ సంబంధాన్ని ప్రస్తావిస్తూ విద్యార్థినులు ఉన్నత ఆదర్శాలతో సమాజానికి సేవ చేయాలని ఆశీర్వదించారు.











**2026 మే 31న** కాంచీపురంలోని శ్రీమఠంలో జగద్గురు కాంచి మహాస్వామి శ్రీశ్రీశ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి మహాస్వామివారి 133వ జయంతి మహోత్సవం భక్తి శ్రద్ధలతో, దివ్య వైభవంతో నిర్వహించబడింది.

జయంతి దినాన ఉదయం విశ్వరూప దర్శనంతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. పూజ్యశ్రీ శంకర విజయేంద్ర సరస్వతి శంకరాచార్య స్వామివారు మరియు పూజ్యశ్రీ సత్య చంద్రశేఖరేంద్ర సరస్వతి స్వామివారి సన్నిధిలో అభిషేకాలు, విశేష పూజలు, వేదపారాయణం మరియు విద్వత్ సదస్సులు నిర్వహించబడ్డాయి. ఇరువురు ఆచార్య స్వామివార్లు బృందావనాల వద్ద అభిషేకాలు, విశేష పూజలు నిర్వహించారు.


ఈ పవిత్ర సందర్భంగా శ్రీమఠానికి విచ్చేసిన పెద్ద సంఖ్యలో పండితులు, విద్వాంసులు మరియు భక్తులకు పూజ్య స్వామివారు అనుగ్రహాశీస్సులు అందజేశారు. జయంతి మహోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించబడిన విద్వత్ సదస్సు విజయవంతంగా ముగియగా, పలువురు విద్వాంసులు సత్కరించబడ్డారు.

మహాస్వామివారి జయంతి సందర్భంగా శ్రీమఠాన్ని దర్శించడానికి నిరంతరంగా తరలివచ్చిన భక్తులు భక్తిపూర్వకంగా ప్రార్థనలు సమర్పించారు. అనంతరం భక్తులందరికీ అన్నదాన ప్రసాదం పంపిణీ చేయబడింది.

పరమాచార్యుల అనుగ్రహ స్మరణతో నిర్వహించబడిన ఈ జయంతి మహోత్సవం ఆధ్యాత్మిక ఉత్సాహం, వైదిక సంప్రదాయం మరియు గురుభక్తికి ప్రతీకగా నిలిచింది.







Sri Chandrasekharendra Saraswathi Viswa Mahavidyalaya (SCSVMV)
(Deemed to be University) | Accredited by NAAC with 'A' Grade
Sponsored and Run by Sri Kanchi Kamakoti Peetam Charitable Trust
Education Rooted in Values
Building character, confidence, and careers.
ADMISSIONS 2026 – 2027
ENGINEERING & TECHNOLOGY
B.E.
Full Time
• CSE • Civil • ECE
• EEE • Mechanical
Part Time
• Civil • ECE • EEE
• Mechanical
M.E.
Power System / CSE / Engineering Design / Embedded System Technologies (FT / PT)
100+ Recruiting Companies
Attractive Placements
State-of-the-Art Laboratories
Strong Industry Connect
B.E. with Hons.,/ Minor Degree in
• Artificial Intelligence and Machine Learning
• Artificial Intelligence and Data Science
• Cyber Security
• Internet of Things (IoT)
• Sensor Technology
• 3D Printing
• Robotics
• Electric Vehicles
• Microgrid Technology
• Electrical & Computer science
• Universal Human Values
• VLSI Design
• 5G Communication Systems
• Image processing and Computer Vision
• Drone Technology
ALLIED HEALTH SCIENCES
B.P.T.
Bachelor of Physiotherapy
B.Optom.
Bachelor of Optometry
B.Sc.
Cardiac Technology / Radiology and Imaging Technology / Dialysis Technology
ARTS & SCIENCE PROGRAMMES
Under Graduate Programmes
• B.Sc. Cyber Security | Data Science | Computer Science
• Computer Science with Cognitive Systems | Chemistry | Physics
• Mathematics (with Computer Applications)
• B.A. Sanskrit * / English
• B.Com. General / Comp. Applications
• B.Com. Professional Accounting
• B.Com. General - ODL *
• Sastri (B.A.) (Sahitya, Vyakaranam Nyaya, Advaita Vedanta)
• B.Ed. • B.B.A. • B.C.A.
Post Graduate Programmes
• M.Sc. Physics / Chemistry / Mathematics
• M.B.A. Regular / Lateral Entry
• M.C.A.
• M.A. Sanskrit* (Sahitya / Nyaya / Vyakarana / Advaita Vedanta)
• Acharya (M.A.) (Sahitya, Vyakaranam, Nyaya, Advaita Vedanta)
*ODL (Open & Distance Learning) is also available
ANVIKSHIKI SCHOOL OF LAW FOR WOMEN
Empowering Women Through Legal Education
Exclusive for Women
• B.A. LL.B. (Hons.)
• B.B.A. LL.B. (Hons.)
• LL.B. (Hons.)
Approved by Bar Council of India
Expert Faculty & Legal Professionals
Moot Courts
Legal Aid Clinics
Dedicated Library
Merit Scholarships available
Hostel facility available
Preference in admission based on CLAT score
SRI JAYENDRA SARASWATHI AYURVEDA COLLEGE AND HOSPITAL (SJSACH)
Only Institution in TN to offer UG, PG & Ph.D in Ayurveda
• B.A.M.S.
• MD/MS (AYURVEDA)
sjsachadmissions@kanchiuniv.ac.in
044 2649 2649 / 8098001626 / 8098001630
www.sjsach.org.in /
@sjsach.scsvmv
WHY CHOOSE SCSVMV?
Upto 100% Merit Scholarship*
100+ Recruiting Companies
Internship & Skill Training
R & D Facilities State-of-the-Art Labs
Academic Excellence Collaborations with IITs and leading Industries
Strong Placements Career Support & Guidance
APPLY NOW
For more information:
+91 96290 32323 | +91 96290 01144 | +91 73059 74770
Where wisdom meets excellence
Where values shape the future


Hara Hara Sankara
sri:
Jaya Jaya Sankara
SHRI SHANKARA VIJAYENDRA SARASWATHI RAMAYANA PATHASHALAI
SHRI SHANKARA VIJAYENDRA SARASWATHI
Ramayana Pathashala
Nazarathpet, Chennai - 600123
Admission - 2026-27
CBSE Schooling up to 12th Standard - No tuition fees
Integrated with Vedic and Cultural Practices
Curriculum Highlights
ॐ Daily Practices
• Sandhyavandanam & Samithadanam
• Brahmayajnam
ॐ Language & Literature
• Samskritam, Srimad Ramayanam
ॐ Vedic Learning: Suktas, Slokas, Sahasranama-s
ॐ Health & Discipline
• Suryanamaskaram,
• Yoga and Sports
ॐ Tradition & Values
• Sadhacara Sampradaya - Regular practice
ॐ Eligibility
• Only for Brahmin Boys with Upanayanam .
• Admission from 5th to 8th Standard.
Scan the QR Code to fill the application form
Contact : Dr. V. Nagarajan - 9894641226




JAYA JAYA SHANKARA HARA HARA SHANKARA JAYA JAYA SHANKARA HARA HARA SHANKARA
JAYA JAYA SHANKARA
SANATANA DHARMA SEVA GRAMAM PODILI
KANCHI KAMAKOTI PEETAM
HARA HARA SHANKARA
SRI KANCHI KAMAKOTI
SANKARA VIDYALAYA (BOYS)
(CBSE Affiliation No 130803)
SANATANA DHARMA SEVA GRAMAM
(Obulakkapalli, Podili, Markapur Dist., AP)
(AN INITIATIVE OF SRI KANCHI KAMAKOTI PEETAM)
Our Features:
• CBSE Curriculum
• Well Qualified faculty
• Strong emphasis on Values, Culture and Empathy
• Spacious Classrooms
• 33 acres with modern Infrastructure
• Computer and Science Labs
• Indoor and Outdoor Sports facility
• Digital and Physical Library
• Technology enabled Learning
• Skill Development
• School buses for Transportation
ముఖ్యాంశాలు:
• CBSE పాఠ్యాంశాలు
• నిష్ణాతులైన బోధనా సిబ్బంది
• విలువలు, సంస్కృతి-సాంప్రదాయాలపై బలమైన ప్రాధాన్యత
• విశాలమైన తరగతి గదులు
• ఆధునిక మౌలిక సదుపాయాలతో 33 ఎకరాలు
• కంప్యూటర్ మరియు సైన్స్ ల్యాబ్‌లు
• ఇండోర్ మరియు అవుట్‌డోర్ క్రీడా సౌకర్యం
• లైబ్రరీ మరియు డిజిటల్ లైబ్రరీ
• టెక్నాలజీ ఆధారిత అభ్యాసం
• స్కిల్ డెవెలొప్మెంట్
• రవాణా కోసం స్కూల్ బస్సులు
ADMISSIONS OPEN 2026-27 FOR CLASSES 4 TO 9
Contact Us: 08499 243719 08499 243775, 93920 94667
Hostel Facility Available
JAYA JAYA SHANKARA HARA HARA SHANKARA JAYA JAYA SHANKARA HARA HARA SHANKARA

SRI KAMAKOTI TOURYATRIKA TRUST

# శ్రీ కామకోటి వాణి

మాస పత్రిక



శ్రీ కామకోటి వాణి మాసపత్రిక చందాదారుగా చేరండి / చేర్పించండి

**సంవత్సర చందా రూ. 680/- రూపాయలు**

Magazine Post ద్వారా పంపబడును.

UPI: srikamakotivaani@icici

వివరాలకు సంప్రదించగలరు :

7200 825 000

E-Mail : skvsubscriptions@gmail.com

BHIM — Scanner for Payments

Bank Details

| | | |
|---|---|---|
| A/c Name | : | Sri Kamakoti Touryatrika Trust SKV |
| Bank | : | ICICI Bank |
| Account No. | : | 440705000345 |
| IFSC Code | : | ICIC0004407 |

JAYA JAYA SHANKARA HARA HARA SHANKARA JAYA JAYA SHANKARA HARA HARA SHANKARA

SRI CHANDRAMOULEESWARAYA NAMAHA



## SHRI KANCHI KAMAKOTI PEETAM

JAGADGURU SHANKARACHARYA SWAMIGAL

SHRIMATAM SAMSTHANAM

1, SALAI STREET, KANCHIPURAM, TAMILNADU - 631502 INDIA

**www.kamakoti.org**

fb.me/srikamakoti

youtube.com/kanchimath

twitter.com/kanchimatham

instagram.com/kanchimutt

koo @kamakoti

**www.kamakoti.tv**

**www.kanchimuttseva.org**

## ESEVA PORTAL

for Online Puja Bookings & Contributions

JAYA JAYA SHANKARA HARA HARA SHANKARA JAYA JAYA SHANKARA HARA HARA SHANKARA



'కామాక్షీతి త్రయో వర్ణాః సర్వ మంగళ హేతవః'